

ముఖ హాజరు తప్పనిసరి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్
జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ హాజరు తప్పనిసరిగా వేయాలని కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి శ్రీధర్‌రెడ్డి అధికారులకు తెలిపారు. సోమవారం స్పందన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు మొదటగా ఈ విషయంపై చర్చించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల నుంచి నూరు శాతం ముఖ హాజరు నమోదు కావడం లేదని, కేవలం 3,4 ప్రభుత్వ కార్యాలయాల నుంచే హాజరు నమోదు అవుతోందని, ఈ విషయంపై ప్రతీ జిల్లా అధికారి శ్రద్ధ వహించాలన్నారు. సాయంత్రం వెళ్లే సమయంలో తప్పని సరి చేసుకోవాలన్నారు. మొదటి నెల ఇబ్బందులను పరిష్కరించుకుంటూ వచ్చే నెలకు పూర్తిగా ముఖ హాజరు నమోదు అయ్యేలా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

భూకబ్జాపై విచారణ జరపాలి

ప్రజాశక్తి - పిఠాపురం
పట్టణంలోని స్థానిక అగ్రహారం ప్రాంతంలో ప్రభుత్వ భూమి కబ్జాపై సమగ్ర విచారణ జరపాలని సిపిఎం నాయకులు సోమవారం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఎం మండల కన్వీనర్ కుంచె చిన్న మాట్లాడుతూ జవహర్ కాలంలో శక్తిపూడి వెళ్లే మార్గంలో అగ్రహారం కోర్టు కింద ఉన్న ప్రభుత్వ భూమి ఎవరు కబ్జా చేశారు ఎవరు విక్రయించారు అనే విషయాలను సమగ్రంగా విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలన్నారు. ప్రభుత్వ భూమిని క్రయ విక్రయాలు జరిపిన వారిపై ఎవరిపైనా సరే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ భూకబ్జాల విషయంపై ఒక సచివాలయ ఉద్యోగి తన ఆవేదన వ్యక్తం చేస్తూ తన భవిష్యత్ మనుగడ ప్రమాదంలో ఉందని సోషల్ మీడియాలో పోస్టుచేశారన్నారు. ఆ ఉద్యోగికి రక్షణ కల్పించాలన్నారు. పట్టణంలో ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో ఆ స్థలాల్లో ప్రభుత్వ భూములు అని బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎంత మంది పేదలు ఇళ్ల స్థలాలు, ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అటువంటి పేదలకు ప్రభుత్వ భూములు నివేస స్థలాల కింద ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోనేటి రాజు, జి వీరబాబు, పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నలుగురికి కారుణ్య నియామకం

ప్రజాశక్తి - కాకినాడ
ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ వివిధ కారణాలతో మరణించిన ఉద్యోగుల కుటుంబీకులకు సోమవారం కాకినాడ కలెక్టరేట్ స్పందన హాల్‌లో కలెక్టర్ కృతికా శుక్లా కారుణ్య నియామకంలో నలుగురికి ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్టుమెంట్‌లో జూనియర్ సహాయకులుగా ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఖాళీల సంఖ్య, రోస్టర్, సీనియారిటీ ప్రకారం అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇచ్చినట్టు తెలిపారు. ఉద్యోగం పొందిన అభ్యర్థులు చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ కృతికా శుక్లా ఈ సందర్భంగా అభ్యర్థులకు సూచించారు.

నియామక ఉత్తర్వులు అందజేస్తున్న కలెక్టర్ కృతిక

108 సిబ్బంది ఆందోళన

- వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులుగా గుర్తించాలి
- ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్
- సిఐటియు ఆధ్వర్యంలో నిరసన శిబిరం

ప్రజాశక్తి - కాకినాడ
108 అంబులెన్స్ సిబ్బందికి ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా తొలగించిన 72 మందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా 108 సిబ్బందికి సమాన పనికి సమానవేతనం అమలు చేయాలని, ముఖ్యమంత్రి హామీ మేరకు 108 లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈఎంటి, పైలెట్లను వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ నియామకాలలో వెయిటేజీ మార్కులు ఇవ్వాలని, కాలం చెల్లిన వాహనాల స్థానంలో నూతన 108 వాహనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో 108 కాకినాడ జిల్లా సిబ్బంది నిరసన శిబిరాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు జి.బేబీ రాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేసిన 108 సిబ్బంది విషయంలో అరబిందో యాజమాన్యం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రతి చిన్న విషయానికి ఇతర జిల్లాలకు బలవంతంగా ట్రాన్స్ ఫర్ చేస్తూ, ప్రశ్నించిన వారిని 72 మందిని చట్ట వ్యతిరేకంగా తొలగించి వారి పోస్టులను లక్షలకు అమ్ముకుంటుందని, గతంలో అరబిందో యాజమాన్యం వేధింపులకు గురిచేస్తూ విధులలోకి తీసుకోకపోతే సమ్మెకు సిద్ధపడతామని హెచ్చరించారు. రోజుకి 12 గంటలు డ్యూటీ చేయిస్తూ కార్మిక చట్టాలకు విరుద్ధంగా 108 సిబ్బంది శ్రమను యాజమాన్యం లాభాలుగా మార్చుకుంటోందని తక్షణమే 108 సిబ్బందికి 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి 108 లొకేషన్‌లో సిబ్బంది కోసం శాశ్వత భవనాలు నిర్మించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి కలుగజేసుకొని 108 ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన శిబిరంలో 108 ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి జయరాం, కోశాధికారి చిట్టిబాబు, మాజీ అధ్యక్షులు రమణ, జిల్లా ఉపాధ్యక్షులు పివివి సత్యనారాయణ, అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ. చంద్రవతి, ఆశా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల ఈశ్వరి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. రాజా తదితరులు శిబిరానికి విచ్చేసి మద్దతు తెలియజేశారు.

108 సిబ్బంది నిరసన శిబిరం వద్ద మాట్లాడుతున్న బేబిరాణి

జిజిహెచ్ గేట్ వద్ద ఆందోళన కొనసాగిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు

హైకోర్టు ఉత్తర్వులు బేఖాతర్...

- జిజిహెచ్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళన

ప్రజాశక్తి - కాకినాడ
కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో తొలగించిన అవుట్ సోర్సింగ్ ఉద్యో గులను హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం విధుల్లోకి తీసుకోవాలని సోమవారం ఆసుపత్రి గేట్ వద్ద ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నాయకుడు పిఎఫ్ రాయుడు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలు తీసుకుంటూ ప్రాణాలు పణంగా పెట్టి సేవలు అందించిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఒక్కసారిగా విధులకు దూరం చేశారన్నారు. ఒక వైపు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ అడ్డగోలుగా తొలగించారని విమర్శించారు. తదుపరి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును సంప్రదించగా తొలగించిన ఉత్తర్వులను రద్దు చేశారని తెలిపారు. అయినా జిజిహెచ్ అధికారులు కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి వ్యవహరించడం శోచనీ యమన్నారు. తక్షణమే తొలగించిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చక్రవర్తి, ఇంద్రాణి, నిర్మల,కళావతి, బేబి రాణి, శ్రీనివాస్, బ్రహ్మం, చిన్ని, నాని, రమణ, నాగభూషణం లతో పాటు సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు పాల్గొన్నారు.

వలస పక్షుల సంరక్షణపై శిక్షణ

ప్రజాశక్తి - తాళ్లరేవు
అంతర్జాతీయంగా వలస పక్షుల సంరక్షణ కోసం వలస పక్షుల గణనలో భాగంగా శిక్షణ కార్యక్రమానికి సంబంధించి బిఎన్‌హెచ్ఎస్ ఆధ్వర్యంలో కోరంగి జీవవైవిధ్య కేంద్రంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎన్ హెచ్ఎస్ డిప్యూటీ డైరెక్టర్ సత్య సెల్వం, సైంటిస్ట్ మహేష్ వర్క్ షాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇతర దేశాల నుంచి కోరంగి అభయారణ్యానికి వచ్చే వలస పక్షులను 10వ తేదీ నుంచి గణన చేయనున్నట్లు కోరంగి ఫారెస్ట్ రేంజర్ వరప్రసాద్ తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది వలస పక్షులు అభయారణ్యానికి ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. వలస పక్షుల గణన కోసం 12 గ్రూపులుగా విభజించినట్లు తెలి పారు. కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి ఐకెవి రాజు, ఐబీసీఎల్ స్టేట్ కోఆర్డినేటర్ మత్యుంజయరావు, పలు కళాశాలకు చెందిన విద్యార్థులు, ఫారెస్ట్ సిబ్బంది విష్ణు, అప్పారావు పాల్గొన్నారు.

వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న శాస్త్రవేత్త మహేష్

ప్రమాదంలో గాయపడిన కార్మికులు

కూలీలపైకి దూసుకెళ్లిన వాహనం

ఐదుగురు కార్మికులకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట
రైల్వే బ్రిడ్జి సమీపంలోని కింగ్ దాబా ఎదురుగా సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక సామర్లకోట - పెద్దాపురం ఎడిబి రోడ్డులో రోడ్డు మరమ్మతు పనులు చేస్తున్న కార్మికులపై సూరంపాలెంనుంచి కాకినాడకు వెళుతున్న టాటా ఏస్ వాహనం దూసుకుని వెళ్లింది. దానితో కార్మికులు పసలపూడి వీరభద్రం, బంగారు నాగేంద్ర బాబులతో పాటు మరో ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తీవ్రంగా గాయపడిన ఇద్దరు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన ముగ్గురిని సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స చేశారు. ప్రమాదానికి కారణమైన వాహన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనిపై కేసు నమోదుచేసి బాధితులకు న్యాయం చేస్తామని పోలీసులు తెలిపారు.

నేడు మంచినీటి సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్
కాకినాడ నగర పాలక సంస్థ పరిధిలో 43వ డివిజన్ ప్రతాప్‌నగర్ కనకదుర్గమ్మ గుడి వద్ద 200 ఎంఎం ఆర్‌సిసి పైప్ లైన్ లీకేజ్ కారణంగా మరమ్మతుల నిమిత్తం పలు ప్రాంతాల్లో మంచినీటి సరఫరా నిలిపివేస్తున్నట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యకుమారి ఓ ప్రకటనలో తెలిపారు.42, 43 వారుల ఏరియాలో ముందస్తుగా మంచి నీటి నిలువ చేసుకోవాలని, అత్యవసరమైతే మంచినీటి సరఫరా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసామని తెలియజేశారు. ఆయా ప్రాంతాలకు అవసరమైతే 9676770461, 9848471415 నంబర్లలో సంప్రదించ్చవ చ్చని తెలియజేశారు.

టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో పోలీస్ అధికారుల ప్రతిభ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్
గుంటూరు ఆఫీసర్స్ క్లబ్‌లో ఈనెల 5 వతేదీ నుండి 8వ తేదీవరకు జరిగిన సీనియర్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ 2023 పోటీల్లో 55-విభాగంలో కాకినాడ జిల్లా ఎఎస్పి బి.సత్యనారాయణ, బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎ.ఆర్. డిఎస్పి పి.విజయ సారథి పోటీల్లో గెలుపొంది ఎంపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జీఎడి ప్రవీణ్ ప్రకాష్ నుంచి కప్పు అందుకున్నారు. వీరిద్దరిని కాకినాడ ఎస్పి ఎం.రవీంద్రనాథ్‌బాబుతో పాటు పలువురు జిల్లా అధికారులు, సన్నిహితులు అభినందనలు తెలిపారు.

అర్జీదారుల సమస్యలు వింటున్న కలెక్టర్ కృతికా శుక్లా

స్పందనకు 312 అర్జీలు

ప్రజాశక్తి - కాకినాడ
కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టరు ఎస్.ఇలాక్కియ, అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఆర్ఓ కె. శ్రీధర్‌రెడ్డి, జడ్‌పి సీఈవో ఎన్‌వివి. సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సరఫరా సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు తదితరాలకు సంబంధించి మొత్తం-312 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన వచ్చే ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పరిష్కార నివేదికకు అర్జీ దారి సమస్య పరిష్కారానికి సంబంధించిన ఫోటోలను తప్పనిసరిగా జత చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ స్పందనకు 59 అర్జీలు

కాకినాడ కార్పొరేషన్
జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే పోలీసు స్పందనకు 59 అర్జీలు వచ్చాయని ఎస్పీ ఎమ్ రవీంద్రనాథ్ బాబు తెలిపారు. సోమవారం పోలీస్ కార్యాలయంలో అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత పోలీస్ అధికారులకు పరిష్కారం కోసం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సకాలంలో అర్జీలను పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరు దష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పి శ్రీనివాస్, అదనపు ఎస్పీ ఏ ఆర్ బి.సత్యనారాయణ, ఎస్బి డి ఎస్ పి ఎం అమెరికా ప్రసాద్, కాకినాడ రెడ్డి ఎస్పి పి మురళీకష్ణారెడ్డి, ట్రాఫిక్ టిఎస్పి ఎం వెంకటేశ్వరరావు, కాకినాడ పట్టణ సిఐలు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కమిషనర్ కే.రమేష్ ఆదేశాల మేరకు ప్రజాస్పందన కార్యక్రమంలో మేనేజర్ కర్రి సత్యనారాయణ ప్రజల నుంచి వచ్చిన వినతు లను స్వీకరించారు. పారిశుధ్యం, టౌన్ ప్లానింగ్, భాగాలకు సంబంధించి ప్రజలు పలు సమస్యలను మేనేజర్‌కు వివరించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ వరకు రాలేని ప్రజలు స్థానికంగా ఉండే సచివాలయాల్లో కూడా వినతి పత్రాలు అందజేయ వచ్చునన్నారు. ప్రతి ఒక్క వినతికి సకాలంలో పరిష్కారం లభిస్తుందని చెప్పారు. పారిశుధ్యం, టౌన్ ప్లానింగ్, ఆక్రమణలు, అనధికార కట్టడాలు సహా ఆయా సమస్యలను స్పందనలో అధికారుల దృష్టికి తీసుకురావచ్చునన్నారు.

అర్జీదారుల సమస్యలు పరిశీలిస్తున్న ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు

కైట్‌లో సంక్రాంతి సంబారాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు
ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు కాకినాడ రూరల్ సీఐ. కె.శ్రీనివాస్ కోరింగ ఎస్ఐ. పి. శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో కైట్ విద్యాసంస్థల క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల ఊరేగింపు, రంగవల్లుల అలంకరణతో కైట్ కళాశాలలో గ్రామీణ వాతావరణం కనిపించింది. చిన్నా రులకు మ్యూజికల్ చైర్స్, యువకులకు వాలీబాల్, యువతులకు టగ్ ఆఫ్ వార్, స్లో సైక్లింగ్, లెమన్ అండ్ స్పూన్ వంటి పోటీలు నిర్వహించారు. అడిషనల్ ఎస్‌పి పి.సత్యనారాయణ సంక్రాంతి సంబరాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి చిన్నారులను, మహిళలను, క్రీడాకారులను ప్రోత్సహించారు. చిన్నారులు నిర్వహిం చిన కోలాటం, కోరంగి ప్రీ స్కూల్ చిన్నారులు వేషధా రణ చిన్నారి అఖిలేశ్వరి మహిషాసుర మర్దిని నత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. పోటీల్లో విజేతలకు ఎఎస్‌పి సత్యనారాయణ బహుమతులు అందజే శారు. కార్యక్రమంలో తాళ్ళరేవు ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి స్వామి సాగర్, కుడుపూడి శివన్నా రాయణ, కోరంగి సర్పంచ్ పి.మంగేష్, ధూళిపూడి బాబి, కె.నాగ రాజు, పెట్ల సూర్యనారాయణ రాజు, టిల్లపూడి నాగేశ్వరరావు, రెడ్డి బాబు, పేర్ని ఆదినారాయణమూర్తి, జి. శ్రీనివాస్, కాదా శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిన్నారుల కోలాటం నత్యాన్ని తిలకిస్తున్న ఎఎస్‌పి సత్యనారాయణ తో ప్రజా ప్రతినిధులు

వైఎస్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

ఘనంగా ప్రజా సంకల్ప యాత్ర వార్షికోత్సవం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్
ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర ముగిసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సామర్లకోట మండలం పెదబ్రహ్మ దేవంలో సీనియర్ ఎంపిటీసీ మలకల సూర్యారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర గహనిర్మాణ సంస్థ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు మాజీ ముఖ్యమంత్రి, కీ.శే. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు , కార్యకర్త లతో కలిసి కేక్ కట్ చేశారు కార్యక్రమంలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, గ్రామ సర్పంచి నీలపాల సత్యనారాయణ, మండల పార్టీ ప్రెసిడెంట్ తాటికొండ అచ్చిరాజు, సీనియర్ ఎంపిటీసీ మలకల సూర్యారావు (సూరిబాబు), పండు, పార్టీ రాష్ట్ర నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, సొసైటీ అధ్యక్షుడు మలకల వరహాలబాబు, ఎంపీటీసీ వైవిబి ప్రసాదరావు, రెడ్నం దొరబాబు, పెండ్యాల వీర వెంకట సత్యనారాయణ, నాగబోయిన రాజబాబు, శేఖర్, వీరంరెడ్డి నాని, కార్యకర్తలు పాల్గొన్నారు. **పెద్దాపురం** మున్సిపల్ సెంటర్లో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు,వైస్ చైర్మన్ లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి,మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ బహూకరిస్తున్న కౌన్సిలర్ నూకరత్నం

పోషకాహార కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం
అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మహిళలకు, బాలలకు, బాలింతలకు, గర్భిణు లకు అందజేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని 20వ వార్డు కౌన్సిలర్ ఒబిలిశెట్టి నూకరత్నం అన్నారు. సోమవారం స్థానిక అంకయ్యపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్వైజర్ మంగ అధ్యక్షతన జరిగిన సభలో గర్భిణులు, బాలింతలకు కౌన్సిలర్ నూకరత్నం పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. అనంతరం నూక రత్నం అంగన్‌వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ బహుకరించారు. కార్యక్రమంలో ఒబిలిశెట్టి గణేష్, అంగన్‌వాడీ వర్కర్ జక్కా ఈశ్వరి దేవి, ఆయా సత్యవేణి, బత్తుల వీరమణి, అల్లాడ లావణ్య, ప్రేమ కుమారి, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు

ఘనంగా హీరో కార్తికేయ పుట్టినరోజు

ప్రజాశక్తి- రౌతులపూడి
వాడు ఎవడు సినీ హీరో రెడ్డి కార్తికేయ పుట్టిన రోజు సందర్భంగా రౌతులపూడిలో పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్, ఆయన అభిమానుల ఆధ్వర్యంలో సోమవారం భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచి వేడుకలు నిర్వహించారు. అలాగే వాడు ఎవడు చిత్రానికి సంబంధించి ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఎమ్మెల్యే పర్వత చేతుల మీదుగా ప్రారంభించారు. సందర్భంగా ఎంఎల్‌ఎ పర్వత మాట్లాడుతూ మంచి చిత్రాలను ప్రజలకు అందించి కార్తికేయ సినీ రంగంలో రాణించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వాసిరెడ్డి జమీల్, వైసీపీ మండల అధ్యక్షుడు శ్రీను మండల పరిషత్ కోఆప్షన్ నెంబర్ సత్యనారాయణ, అభిమానులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ఇష్టానుసారంగా భారతమాల భూసేకరణ

- నష్టపరిహారం చెల్లింపుపై రైతుల ఆందోళన
- గత 15 ఏళ్లగా కొత్తపల్లి మండలంలో పెరగని భూ ప్రభుత్వ ధరలు
- ఎంపి, కలెక్టర్, ఎంఎల్‌ఎలకు రైతుల వినతులు

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి
కొత్తపల్లి మండలంలో భారతమాల రోడ్డుకు చేస్తున్న భూ సేకరణ ఇష్టానుసారంగా జరుగుతోందని రైతులు ఆందోళన చేశారు. రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా నాలుగేళ్ల క్రితం భారతమాల రోడ్డుకు చేసిన సర్వే ప్రకారం భూ సేకరణ చేయడంపై రైతులు సర్వత్రా నిరసన వ్యక్తం చేస్తున్నారు. రూ.కోటి పలికే భూములకు రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వడం లేదని రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో జగనన్న కాలనీకి సైతం ఎకరాకు 40 నుంచి 50 లక్షలు ఇస్తే... ప్రస్తుతం భారతమాల రోడ్డుకు సేకరించే భూములకు కనీసం రూ.25 నుంచి రూ.30 లక్షలు వరకు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని కొత్తపల్లి మండల రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సంబంధిత అధికారులను ప్రశ్నించారు. రోడ్డు భూసేకరణకు చేసే వ్యవహారం అంతా ఏకపక్షంగా కొనసాగుతోందని రైతులు కాకినాడ ఎంపీ వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్లా, పిఠాపురం ఎంఎల్‌ఎ పెండెం దొరబాబులకు వినతి పత్రాలు అందజేశారు.

అభివృద్ధి పేరిట రైతుల నుంచి బలవంతంగా భూములు సేకరించడం చట్టబద్ధంగా లేదని ఆమరవిల్లి మాజీ సర్పంచ్ బోరా రమణారెడ్డి అధికారులకు తెలిపారు. భారతమాల రోడ్డు అధికారులు ప్రభుత్వ భూములను సైతం వదిలి రైతులకు చెందిన జిరాయితీ భూములలో రోడ్డు వేయడం ఏంటని ప్రశ్నించారు. గతంలో వేసిన బీచ్ రోడ్డుకే నేటికీ ఇంకా రైతులకు నష్టపరి హారం అందలేదని ప్రజా ప్రతినిధులకు వివరించారు. అంతేకాకుండా ప్రస్తుత భారతమాల రోడ్డు సిఆర్‌జెడ్ పరిధిలో సముద్ర సమీపం నుంచి రోడ్డు వెళుతోందని దీని మూలంగా మత్స్యకారులు నష్టపోతారన్నారు. రైతులు మనోభా వాలను, రైతుల స్థితిగతులను, రైతులకు చెల్లించే నష్ట పరిహారం చెల్లింపులపై రైతులను ఏమాత్రం సంప్రదించకుండా జిల్లా రెవెన్యూ యంత్రాంగం భారతమాల రోడ్డుకు అనుకూలంగా ప్రవర్తిస్తున్నారని మాజీ సర్పంచ్ రమణారెడ్డి, రైతు ప్రతినిధులు ప్రజాప్రతినిధులకు తెలిపారు. రైతులకు నష్టపరిహారం చెల్లింపు విషయంలో, రోడ్డు వేసే ప్రక్రియలు నిబంధనలకు విరుద్ధంగా జరుగు తున్నాయని, దీనిపై ఆందోళన చేస్తామని రైతు ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో పలువురు రైతులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎంపీ గీతకు, ఎంఎల్‌ఎ దొరబాబుకు వినతిపత్రం అందిస్తున్న మాజీ సర్పంచ్ రమణారెడ్డి, సాగరమాల రైతులు

కేక్ కట్ చేసి వేడుకలు జరుపుతున్న టిడిపి నాయకులు

నవశకానికి నాంది పలికిన ఎన్‌టిఆర్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కీ.శే.నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాకినాడ సిటీ మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ నేడు 40 ఏళ్ల క్రితం తెలుగువాడు అంటే మద్రాసి కాదు ఆంధ్రుడు అని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల కాలంలోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి చరిత్రను సృష్టించారని, ప్రతి పేదవాడికి కూడు గుడ్డ నీడ ఉండాలని ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చి పేద వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత అన్న ఎన్‌టిఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో మల్లిపూడి వీరు, కొల్లబత్తుల అప్పారావు, ఎండి జిలాని, ఎం.డి అన్సర్, ఏవిడి మెంటారావు, మీసాల సునీత, బంగారు సత్యనా రాయణ, అంబటి చిన్న, తుమ్మల రమేష్, వమ్మి బాలాజీ పాల్గొన్నారు.

బాల మందిరంలో సంక్రాంతి పోటీలు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

మాధవపట్నం జమునానగర్ కాలనీలో అంగర లక్ష్మీకాంతం ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల మందిరంలో విద్యార్థులకు సంక్రాంతి సంబరాలపై పోటీలు నిర్వహించారు. బాలికలకు రంగవల్లుల పోటీలు, బాలురుకు చిత్రలేఖనం పోటీలను ట్రస్టు కన్వీనరు అంగర గోపాలకృష్ణ (కృష్ణశ్రీ) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నె15వ తేదీన జరిగే బాలమందిరం సంక్రాంతి వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు చెప్పారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పోటీల్లో బాల మందిరం విద్యార్థులు హుషారుగా పాల్గొన్నారు.

పెద్దాపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం 21,22,23,24 వార్డులలో సోమవారం పట్టణ టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చినరాజప్ప మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివద్ధి, సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన నుండి అభివద్ధి జరగలేదన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు,టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంది సత్యనారాయణ, తూతిక రాజు,కందుల విశ్వేశ్వరరావు, కొరిపూడి రాజు,ఆరిఫ్ ఆలీ, బొడ్డు ఉదయ్ పాల్గొన్నారు.

నిరంకుశ నిర్ణయాలతో జగన్ రెడ్డి పాలన

కాకినాడ కార్పొరేషన్ : నిరంకుశ నిర్ణయాలతో జగన్ రెడ్డి పాలన సాగిస్తుడని, చెత్తకు పన్ను వేసి వేల కోట్లు రూపాయలు జనం నెత్తిన జగన్ రెడ్డి భారం మోపాడని, వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని కాకినాడ సీటీ మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు మండిపడ్డారు. వైసీపీ పాలనలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి మన కాకినాడకి కార్యక్రమంలో భాగంగా 43వ డివిజన్‌లో పర్య టించి ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మల్లిపూడి వీరు, డివిజన్ నాయకులు నీలకాయల సన్నీ కుమార్, లిఖితపూడి శ్రీధర్, సాదే సత్తిబాబు, ఖమ్మం గణేష్, మేడిశెట్టి సుబ్బారావు, నరం శ్రీనివాస రావు, గొల్లంకుల శివరామకష్ణ, బిల్లా నవీన్ కుమార్, ఏవిడి మెంటారావు, నానావరపు సుబ్రహ్మణ్యం, దండుప్రోలు నాగబాబు, ఎండి అన్సర్ పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

కోటనందూరు : మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందాలని ఉద్దేశంతో మండల మహిళా సమైక్య ద్వారా ఉన్నది రుణాలను మంజూరు చేసినట్టు మండల పరిషత్ అధ్యక్షులు లగుడు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ 89 మందికి రూ.49 లక్షల రుణాలు అంద జేసినట్టు తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి మహిళలు స్వయం ఉపాధి పొందడానికి ఈ రుణాలు దోహదపడతాయని అన్నారు. మండల పరిధిలో 17 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.కోటి యాభై లక్షల ఇవ్వాలని ప్రణాళిక రూపొం దించినప్పటికీ గతంలో తీసుకున్న రుణాలు చెల్లించకపోవడం వల్ల కొంత మందికి మాత్రమే రుణాలు అందజేశామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో డిపిఎం కేశవ్, ఏపీఎం సూర్యకుమారి, ఎంపీడీవో ఎస్ ఎస్ శర్మ, లంక ప్రసాద్, కొరుప్రోలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కారు వద్ద ఎంపీ భరత్

ఆకట్టుకున్న రోల్స్‌రాయ్స్‌కారు

కడియం : ఇటీవల కాలంలో అరుదైన పాత వస్తువులు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంటూ ప్రజల ఆదరణ చూరగొంటున్నాయి. కడియపులంక సత్యదేవా నర్సరీ కుటుంబానికి సంబంధించిన ఫంక్షన్ స్థానికంగా ఒక ప్రైవేట్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు నాయకులు, నేతలు తమ ఆండ్రాయిడ్ ఫోన్లకు పని చెప్పారు. కారణం అక్కడ అందంగా ముస్తాబైన 1988 మోడల్ రోల్స్ రాయ్స్ కారు. ఈ కారువద్ద పలువురు ఫొటోలు దిగారు. రాజమహేంద్రవరం ఎంపి మార్గాని భరత్‌సైతం కారు వద్ద ఫొటోలు దిగారు.

మత్స్యకారుల సొసైటీకి స్థలం ఏర్పాటు

ప్రజాశక్తి-మండపేట

మత్స్యకారుల సొసైటీ నిమిత్తం 10 సెంట్ల స్థలాన్ని ఏర్పాటు చేయాలని ద్వారపూడి తదితర ప్రాంతాల వారు కోరడంతో తోట స్థలం ఇచ్చేందుకు ఎమ్‌ఎల్‌సి తోట త్రిమూర్తులు సముఖత తెలిపారుద్వారపూడిలో ఎమ్‌ఎల్‌సి తోట త్రిమూర్తులను మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. ద్వారపూడి తదితర ప్రాంతాలకు చెందిన మత్స్యకారులు రాజమహేంద్రవరం వెళ్లి వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నేపథ్యంలో కొద్ది రోజుల క్రితం ద్వారపూడి మత్స్యకారులు రాజమహేంద్రవరంలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించరాదని అక్కడ వారు చెప్పారు. అయితే ఈ సమస్యను ఎమ్‌ఎల్‌సి తోట త్రిమూర్తులు దృష్టికి తీసుకు వచ్చారు. ఆయన రాజమహేంద్రవరం హుడా ఛైర్మన్ షర్మిల రెడ్డికి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించడంతో వారు ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈతకోట కిన్నెర, ఉప సర్పంచ్ తులా శేషారావు, సొసైటీ చైర్మన్ దంతులూరి శ్రీరామ వర్మ, తులా రంగారావు, పోలినాటి సత్యనారాయణ,గొనిశెట్టి ఆంజనేయులు, పోతుల రాంబాబు, సంగిశెట్టి రమేష్, గజ్జి వెంకటరమణ, పి.జటాదరుడు, చిక్కాల శ్రీను, సత్తి సత్తిబాబు, నామాల పెద వెంకన్న పాల్గొన్నారు.

శెట్టి బలిజ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

వెదురుమూడి లో ఆదివారం రాత్రి మండల శెట్టిబలిజ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మండల శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షులుగా వాసంశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కొప్పిశెట్టి శ్రీనివాస్, కార్యదర్శిగా వనుం పార్థసారథి, ట్రెజరర్‌గా శీలం రాంబాబు, గౌరవ అధ్యక్షులుగా శీలం సత్యనారాయణ, పెంకె వెంకట్రావు , గుత్తుల రామకష్ణ, పితాని రామచంద్ర రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మేడిశెట్టి దుర్గారావు, కాదా వెంకట రాంబాబు, చిట్టూరి నాగేంద్రప్రసాద్. మేడిశెట్టి గోవిందు, మట్టపర్తి పాలరాజ్ పాల్గొన్నారు.

జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఖోఖో టోర్నమెంట్ను ప్రారంభిస్తున్న ఎంపీ గీత, ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు, విసి ప్రొ. జివిఆర్ ప్రసాద్ రాజు... వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి పాల్గొన్న క్రీడాకారులు

'సౌత్ జోన్' ఖోఖో టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె. క్రీడా ప్రాంగణంలో ఈ నెల 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ (ఏఐయు) సహకారంతో జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఖో-ఖో టోర్నమెంట్‌ను కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా ప్రాంగణంలో సోమవారం వీసీ జివిఆర్.ప్రసాదరాజు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా కాకినాడ రూరల్ ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు, గౌరవ అతిథులుగా జిల్లా ఎస్‌పి ఎం.రవీంద్ర నాథ్ బాబు, ప్రత్యేక అతిథులుగా స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఎ. భాస్కర్, ఖో-ఖో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, జనరల్ సెక్రటరీ ఎం.సీతారామిరెడ్డి, ట్రెజరర్ ఎల్.గోవిందరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రీడాస్ఫూర్తితో ఆడి ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు. కాకినాడ రూరల్ ఎంఎల్‌ఏ కురసాల కన్నబాబు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోని ఆరు రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులను, అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఎస్‌పి రవీంద్రనాధ్ బాబు మాట్లాడుతూ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఖో-ఖో టోర్నమెంట్‌ను విజయవంతం చేసేందుకు పోలీసు అధికారుల తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. జెఎన్‌టియుకె వీసి ప్రసాదరాజు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలలోని 78 యూనివర్శిటీల నుండి 1200మంది క్రీడాకారులు, 300 మంది అధికారులు, కోచ్‌లు హాజరయ్యారన్నారు. క్రీడాకారులకు, అధికారులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ కెవి. రమణ, రిజిస్ట్రార్ ఎల్.సుమలత, ఓఎస్‌టి డి.కోటేశ్వరరావు, డైరెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, యుసిఇకె ప్రిన్సిపాల్, యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ మరియు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.శ్యామ్ కుమార్, ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్స్ కార్యదర్శి జి.పి.రాజు, నగర ప్రముఖులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- రోడ్లు భవనాల శాఖ మంత్రి రాజా

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. స్థానిక శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాలలో ఐదు రోజులపాటు జరిగే టేబుల్ టెన్నిస్ పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ తాను శ్రీ ప్రకాష్ పాఠశాలలోనే చదువుకున్నా నన్నారు. ఈ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యా బోధనతో పాటు సాంస్కృతిక, క్రీడా రంగాలకు కూడా ప్రోత్సాహం అందిస్తారన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థులు అందరినీ ఆయన అభినందించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దఢత్వం,మానసిక వికాసం,ఆరోగ్యం అభివద్ధి చెందుతుందన్నారు. పాఠశాల డైరెక్టర్ సిహెచ్ విజయ ప్రకాష్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో 24 క్లస్టర్ల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజయం సాధించిన 1200 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు. ఈ పోటీల ప్రారంభం సంద ర్భంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులు, గల్ఫ్ దేశాల నుండి వచ్చిన విద్యార్థులు తమ తమ పాఠశాలల జెండాలతో మార్చ్‌ఫాస్ట్ నిర్వహిం చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, మట్టే శ్రీనివాస్, ప్రసాద్, ఆదేశ్, సీనియర్ ప్రిన్సిపాల్ ఎంవివి ఎస్ మూర్తి, పాఠశాల అకాడమిక్ కల్చరల్ కో-ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోటీలు ప్రారంభిస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా

దీక్షాశిబిరం నుంచి పుదుచ్చేరి గవర్నర్‌తోమాట్లాడుతున్న ఎంఎల్‌ఎ అశోక్

4వ రోజుకు గొల్లపల్లి నిరవధిక దీక్ష

-దీక్షపై స్పందించిన పుదుచ్చేరి గవర్నర్

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ యానాం ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ చేపట్టిన నిరవధిక దీక్ష సోమవారానికి నాలుగవ రోజుకు చేరింది. గొల్లపల్లి దీక్ష పై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళ సై రాజన్ స్పందించారు. గవర్నర్ స్వయంగా గొల్లపల్లికి ఫోన్ చేసి మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని వెంటనే దీక్ష విరమించి ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని తెలిపారు. రెండు నెలల క్రితం ముఖ్యమంత్రి రంగస్వామి హామీ ఇచ్చినా చర్యలు తీసుకోలేదని ఆయన గవర్నర్ కు వివరించారు. పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగసామి ప్రజా ఉత్సవాల ముగింపు సభలో పాల్గొనేందుకు ఆదివారం యానాం విచ్చేశారని అయితే ఒక శాసన సభ్యుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాలుగు రోజులుగా ఆమరణ దీక్ష చేస్తుంటే కనీసం పరామర్శించకుండా తిరిగి పుదుచ్చేరి వెళ్లిపోవడంపై ప్రజలు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందన్నారు. గొల్లపల్లికి మద్దతుగా అధిక సంఖ్యలో మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు ఎంఎల్‌ఎ అశోక్‌కు దీక్షకు మద్దతు తెలిపి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి మునిసామి దీక్షా శిభిరానికి వెళ్లి ఎంఎల్‌ఎ గొల్లపల్లిని దీక్ష విరమించమని కోరగా సమస్యలు పరిష్కారించే వరకూ దీక్ష విరమించేది లేదని ఎంఎల్‌ఎ స్పష్టం చేశారు. పుదుచ్చేరి హెూం మంత్రి నమశ్శివాయ, ముగ్గురు ఎంఎల్‌ఎలు యానాం రావడానికి పుదుచ్చేరిలో బయలుదేరారు. మంగళవారం ఎంఎల్‌ఎ అశోక్‌తో చర్చలు జరుపనున్నారు.

ఇపిఎఫ్ పింఛను రూ.9 వేలు చెల్లించాలి

- పెన్షనర్ల జిల్లా కమిటీ సమావేశం డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల సమస్యలపై నిర్లక్ష్యం వీడి వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఎ.పీ.అర్.పీ. ఎ.రాష్ట్ర కోశాధికారి సిహెచ్. సత్యనారాయణరాజు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక యు.టి.ఎఫ్ కార్యాల యంలో జిల్లా కమిటీ సమావేశం కె.రమణమూర్తి అధ్యక్షతన జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ.రామేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల పెన్షన్లు ప్రతినెలా సకాలంలో చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందన్నారు. పెన్షనర్లకు చెల్లించవలసిన పెన్షన్లు, డి.ఎ. బకాయిలు, ఎ.పీ.జి. ఎల్.ఐ., జి.ఐ.ఎస్., పీ.ఎఫ్ ఫైనల్ పేమేంట్లు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి కె.సత్తిరాజు మాట్లాడుతూ ఇ.పీ.ఎస్.పెన్షనర్ల సమస్యలపైన డిసెంబర్ 7,8 తేదిలల్లో చలో ఢిల్లీ కార్యక్రమంలో కాకినాడ జిల్లా నుండి 12 మంది పాల్గొన్నారన్నారు. పార్లమెంట్లో సిపిఎం ఎంపి ఎలామారం కరీం ఇపీఎస్ పెన్షనర్ల సమస్యలపైన నోటీసు ఇచ్చి మాట్లాడి కనీస పెన్షన్ రూ9 వేలు చెల్లించాలని, కోర్టు తీర్పులు అమలు చేయాలని డిమాండ్ చేసారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం పెన్షనరల సమస్యలు పైన కనీస స్పందన తెలప కుండా తప్పించుకునే ధోరణి అవలంభిస్తోందన్నారు. ఎ.పీ.ఆర్.పీ.ఎ రాష్ట్ర మహాసభలు కాకినాడలో నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపైన జిల్లా ఖజానా అధికారికి ప్రాతినిథ్యం చేయాలని, సంఘ సభ్యత్వం చేర్పించాలని కమిటి ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని సత్తిరాజు తెలియజేశారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జోగా అప్పారావు, యు.ఎస్.ఎన్.రెడ్డి, వెంకటరామణ, కర్రిబాబురావు, విశ్వనాద్, బి. అశోక్, వేదవల్లి, భాగ్యవతి, లక్షణరావు, బి. సత్యనారాయణ, మోహనమురళి, జార్జిబర్నబస్, సాయిబాబు మొదలైన వారు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామేశ్వరరావు

పెద్దాపురంలో మరిడమ్మ గరగల ఉత్సవం

ఘనంగా మరిడమ్మ గరగల ఉత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

సంక్రాంతి సందర్భంగా వార్షిక కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక మరిడమ్మ వారి గరగలు అమ్మవారి పుట్టిల్లయిన సామర్లకోటలోని చింతపల్లి వారి ఇంటికి వెళ్లి గరగల, డప్పుల నత్యాలతో తిరిగి వచ్చారు. ఆలయ అసిస్టెంట్ కమి షనర్ సిహెచ్ రామ్మోహన్రావు ఆధ్వర్యంలో ఈ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

హత్య కేసులో మరో నిందితుని అరెస్ట్

ప్రజాశక్తి-మండపేట

గత ఏడాది డిసెంబర్ 31న పట్టణంలోని బైపాస్ రోడ్డులో జరిగిన కుంజాల సురేష్ (26) హత్య కేసుకు సంబంధించి ఏడుగురు నిందితులపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు సంబంధించి ఆదివారం రాత్రి డ్రైవర్ శెట్టి వీర వెంకటేశ్వరరావు, గునుపల్లి నాగ సాయి కష్ణ ప్రసాద్ లను అదుపులోనికి కోర్టులో హాజరు పరచగా ఆలమూరు కోర్టు వారిద్దరికీ రిమాండ్ విధించింది. ఈ కేసుకు సంబంధించి సోమవారం ఆలమూరు మండలం పెనికేరు గ్రామానికి చెందిన మేనుగుల శ్రీను (మారి శ్రీను)ను కపిలేశ్వరపురం మండలంలోని కపిలేశ్వరపురంలో అదుపులోను తీసుకుని కోర్టులో ఆధారపరిచినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. మిగిలిన నలుగురి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

సంక్షేమ పాలనే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజాసంక్షేమ పాలనే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. సోమవారం దేవగుప్తం అరవ చెరువు ప్రాంతాల్లో గడప..గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం మంత్రి దేవగుప్తంలో ఒహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అరవ చెరువులో ఒహెచ్ ఎస్ఆర్ వాటర్ ట్యాంకును ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాధనాల వెంకటరావు, ఎంపిప శేషారావు, బాపూజీ, రామకష్ణ, వెంకటేశ్వరరావు, సాధన శ్రీనివాసులు పాల్గొన్నారు. **రావులపాలెం** గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కొత్తపేట ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం రావులపాలెం మండలం పొడగట్లపల్లిలో ఆయన గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.

కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుల ధోనిపాటి సత్యనారాయణ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ముందుగా కార్యకర్తల రిపోర్టును రాష్ట్ర కర్తవ్యాలను జిల్లా కార్యదర్శి పశ్చిమాల వసంత కుమార్ వివరించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కెవిపిఎస్ ముద్రించిన 2023 సామాజిక ఉద్యమ క్యాలెండర్ ను పెయ్యల పరుశరాముడు ఆవిష్కరించారు.

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - ఆలమూరు

సారా తరలిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి సోమవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం.. వివిధ రహదారుల కూడళ్లలో సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నమన్నారు. ఇందులో భాగంగా నాటు సారాను ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న మండలంలోని జొన్నాడకు చెందిన కోమలి దుర్గా ప్రసాద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్దనుంచి 100 లీటర్ల నాటు సారాని, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామని ఎస్ఐ తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రార్థనా మందిరం దగ్ధంపై కేసు నమోదు

ప్రజాశక్తి - అంబాజీపేట

గంగలకుర్రు అగ్రహారం ప్రభాకర్ నగర్ కాలనీలో బ్లెస్సింగ్ ప్రార్థనా మందిరం (చర్చి)ని గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారన్న ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదుచేశారు. వివరాలు ఇవి... చర్చి దగ్ధం ఘటనలో చర్చి బరకాలు, కుర్చీలు కాలిపోయాయి. స్థానికులు సహకారంతో మంటలు ఆర్పివేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని చింతపల్లి వెంకటేశ్వరరావు సోమవారం ఫిర్యాదు చేసినట్లు అంబాజీపేట ఎస్ఐ ఎ.చైతన్య కుమార్ తెలిపారు. ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అగ్ని ప్రమాద స్థలం పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

కొద్దిరోజుల క్రితం మండలంలోని ద్వారపూడి మెయిన్ రోడ్డులోని పుష్పలక్ష్మి, కోవై లక్ష్మి ఇండస్ట్రీలలో జరిగిన అగ్ని ప్రమాద సంఘటనా స్థలాన్ని ఎమ్ఎల్‌సి తోట త్రిమూర్తులు, గ్రామ సర్పంచ్ ఈతకోట కిన్నెర, ఉప సర్పంచ్ తులా శేషారావు, సొసైటీ చైర్పర్సన్ దంతులూరి శ్రీరామవర్మలతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో తోట ఫోన్లో మాట్లాడి నష్టపరిహారానికి తగు చర్యలు చేపట్టాలన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: ప్రత్తిపాడు

I.A.No. 493/2022
O.S.No. 132/2017

బిట్వీన్:
పర్వత రామారావు ...పిటీషనరు /వాది
మరియు
పర్వత వెంకట్రావు ...రెస్పాండెంటు /ప్రతివాది

ఓ.ఎస్.నెం. 132/2017 అను దావాను వాది, ప్రతివాదిపై Specific Performance దావాను పై కోర్టులో దాఖలు చేయడం జరిగింది. గౌరవనీయ కోర్టు వారు వాది హాజరు కాకపోవడంతో ది.14-11-2022వ తేదీన దావాను డిస్మిస్ చేయడం జరిగింది. వాది Order 9, Rule 9, 151 CPC పిటీషను పై కోర్టులో రెస్పాండెంటు /ప్రతివాదిపై Set aside the default order పై వేయగా ఐ.ఎ.నెం. 493/22గా నంబరు అయింది. ఐ.ఎ.నెం. 493/22లో రెస్పాండెంటు /ప్రతివాదికి కోర్టు వారి నుండి నోటీసులు పంపినా తీసుకొనక కాలయాపన చేస్తున్నారు. కావున పై కోర్టులో పై కేసు **ది. 24-02-2023వ తేదీకి వాయిదాకు ఉన్నది. ఆరోజున రెస్పాంటెంటు /ప్రతివాది స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా కాని హాజరయ్యి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియజేయవలెను.** లేని ఎడల పరోక్షమున కేసు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

బుగత వెంకటశివన్నారాయణ
న్యాయవాది, డో.నెం. 9-4,
ప్రత్తిపాడు. సెల్: 98490 64436

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో హమాలీ కార్మికుడు మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక ఐఎంఎఫ్ఎల్ డిపోలో హమాలీగా పని చేస్తున్న కార్మికుడు ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దాపురం గ్రామానికి చెందిన నారపాటి వీరబాబు (37) ఆదివారం సాయంత్రం పొద్దుపోయాక సామర్లకోట నుండి పెద్దాపురం వెళుతుండగా చీకటి పడుతూండటంతో ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో అక్కడి కక్కడే మతి చెందాడు. మతుడికి భార్య, ఒక పాప, బాబు ఉన్నారు. వీరబాబు గతంలో హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శిగా కూడా పనిచేశారు. వీరబాబు మతికి సంతాపంగా స్థానిక డిపో బేవరేజెస్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నాళం సత్యనారాయణ, వి.అప్పలరాజు ఆధ్వర్యంలో డిపోలో సేవలను ఆపివేశారు. స్థానిక డిపో డిఎం, ఎఎంలు వీరబాబు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అంత్య క్రియలలో బేవరేజెస్ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు విప్పర్తి కొండలరావు సిఐటియు జిల్లా కార్యదర్శి బాలం శ్రీనివాస్, పెద్దాపురం సిఐటియు నాయకులు సిరపరపు శ్రీనివాసు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కరణం ప్రసాద్ రావు, సామర్లకోట శాఖ కార్యదర్శి కరణం శ్రీనివాస్ డిపోలోని 60 మంది హమాలీలు పాల్గొన్నారు.

నిందితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

300 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి- రావులపాలెం

రోడ్డు మార్గం మీదుగా తరలిస్తున్న 300 కేజీల గంజాయిని రావులపాలెం పోలీసులు పట్టుకున్నారు. కొత్తపేట ఎస్‌డిపిఒ పర్యవేక్షణలో రావులపాలెం సిఐకి అందిని సమాచారంపై రావులపాలెం మండలం గోపాలపురంలో గొడౌన్ దగ్గర జాతీయ రహదారిపై తణుకు వైపు వెళ్తున్న వాహనాలను తనిఖీ చేశారు. బొలెరో వాహనంలో గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రైవర్ పోతు శివను అదుపులోకి తీసుకుని విచారించగా అక్రమ సంపాదనకు ఆశపడి గంజాయిని తరలిస్తున్నట్లు తెలిపాడు. ఈ మేరకు అతని వద్ద నుంచి రూ.2.60 లక్షల విలువగల 300 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణాకు ఉపయోగిస్తున్న బొలెరో వాహనాన్ని సీజ్ చేశారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి కి తీవ్రగాయాలు

ప్రజాశక్తి- రామచంద్రపురం

కె.గంగవరం మండలం కుందూరు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇవి.. కుందూరుకు చెందిన గెడ్డం చిన్న తన సైకిల్ పై రోడ్డు దాటుతుండగా సచ్చివాడ గ్రామం నుంచి వస్తున్న యువకుడు తన మోటార్ సైకిల్‌తో ఢీకొన్నాడు. తీవ్ర గాయాలైన చిన్నాను రామచంద్రపురం ఏరియా ఆస్పత్రికి తరలించి, మెరుగైన చికిత్సకు కాకినాడ తరలించారు. దీనిపై పోలీసు కేసు నమోదు రేపు చేస్తున్నారు

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 6/2019
O.S.No. 46/2019

D.H.R: తెలగంశెట్టి సత్యవతి
J.D.R's:
1) కామిశెట్టి శీతారత్నం (డైడ్)
LRS
2) కామిశెట్టి సత్యనారాయణ
3) కామిశెట్టి రామకృష్ణ
4) కామిశెట్టి శ్రీనివాసరావు @ శ్రీను
(2 to 4 JDR's are added as LRS of the deceared JDR as per order Dt. 5-11-19 in E.A.85/19)

వేలం ప్రకటన

పై నెంబరు డిక్రీ బాకీకు గాను జె.డి.ఆర్స్. తాల్కు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థి శ్రీకోర్టు వారిచే **ది.03-02-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయతు వేలం జరుపబడును.** కావలసిన వారు పాడుకొన వచ్చును. వేలం షరతులను కోర్టు వారి నజారత్‌యందు గాని, డి.హెచ్.ఆర్. అడ్వకేట్ వద్ద గాని తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

ప॥గో॥జిల్లా (ప్రస్తుతం తూ॥గో॥జిల్లా) అనంతపల్లి సబురి॥ లో చేరిన దేవరపల్లి మండలం, యాదమోలు గ్రామంలో జె.డి.ఆర్స్. తాలూకు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు గల య.0-04ట్లు స్థలంన్నూ, ఇందలి డో.నెం. 3-274, ఎసెస్‌మెంట్ నెం. 850రు గల ఆర్.సి.సి. బిల్డింగునకు హద్దులు:
తూర్పు: అనిశెట్టి వెంకట్రావు తాల్కూ ఇల్లు స్థలం.
దక్షిణం: మేకల నాగేశ్వరరావు తాల్కూ ఇల్లు స్థలం.
పడమర: అనిశెట్టి గంగరాజు భూమి. **ఉత్తరం:** అనిశెట్టి గంగరాజు మరియు సోమరాజు గార్ల భూమి.
ఈ హద్దుల మధ్య య.0-04 ట్లు స్థలంన్నూ, ఇందలి డో.నెం.3-274రు గల ఆర్.సి.సి. బిల్డింగు వాటి తలుపులు, కిటికీలు మరియు ద్వారబంధములు వ॥లు సహా.

డి.హెచ్.ఆర్ విలువ : రూ.5,00,000/-
అమీనా విలువ : రూ.10,00,000/-
ఎస్.ఆర్.ఓ. సర్టిఫికెట్ విలువ : రూ.6,55,600/-
ఇ.సి. దాఖలా లావాదేవీలు ఏమియున్ను లేవు.

వల్లభనేని వెంకట సుబ్బారావు
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్,
కొవ్వూరు.